## నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ

హసన్‌పర్తి, అక్టోబర్ 30: భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయంఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులకు సీసీ టీవీ ట్రైనింగ్(ఇన్‌స్టాలేషన్)లో 13 రోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ బాస రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ, వరంగల్, జయశంకర్‌భూపాలపల్లి, జనగామ, ములుగు, మహబూబాబాద్ జిల్లాల నుంచి ఆసక్తి గల అభ్యర్థులు దరాఖాస్తు చేసుకోవచ్చున్నారు. వయో పరిమితి 18 నుంచి 45 సంవత్సరాలు, తెలుగులో రాయడం, చదవడం వచ్చి ఉండాలి. చదువుకుంటున్న విద్యార్థులు అర్హులు కాదు. తెలుపు రేషన్‌కార్డు ఉండాలి. 4 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, రేషన్, ఆధార్‌కార్డు, విద్యార్హత జిరాక్స్ కాపీలు తీసుకొని భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయంఉపాధి శిక్షణా సంస్థ, సంస్కృతి విహార్, టీటీడీసీ హసన్‌పర్తి, హనుమకొండ జిల్లాలో 5-11-2023 లోగా పేర్లు సమోదు చేసుకోవాలి. శిక్షణ 6-11-23 నుంచి ప్రారంభమవుతుంది. ఉచిత భోజన వసతితోపాటు మెటీరియల్ ఉచితంగా ఇస్తారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు స్కిల్ ఇండియా సర్టిఫికెట్, టూల్ కిట్స్ ఇస్తారు. మరిన్ని వివరాలకు 9704056522, 9849307873, 6281260878,9849108934 నంబర్లలో సంప్రదించాలని కోరారు. మున్సిపాలిటీ నివాస ప్రాంతం వారు అనర్హులని తెలిపారు.


NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

jobs Apply Now!

★శ్రీ విజయలక్ష్మి వెజ్ - నాన్ వెజ్ పచ్చళ్ళు గ్రామాలలో సేల్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 30 వేలు+ ఉంటుంది. బైక్ తప్పనిసరి మండలానికి ఒకరు మాత్రమే ఆసక్తి గలవారు సంప్ర : 9030585133
KMM-10471

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**CHANGE OF NAME**

I, the under signed **NARAGANI VENKATAIAH** (New Name) previously called **NARAGONI VENKATAIAH** (Old Name) and Residing at H.No. 2-21, Palampeta, Venkatapur, Mulugu Dist. T.S. India, and solembly declare.

**PASSPORT MISSING**

I, **Thummala Sunil Kumar** S/o Thummala Sachidooda Reddy, Age: 56 yrs, Lost my **Passport No. B24194B1** While Copying the Xerox Center at Subedari, Hanamkonda On 10-09-2023. And not tracedout till today. If anyone see my Passport please inform R/o H.No. 1-8-243/A, Flat No. 501, Kishore Bhavan, Balasamudram, Hanumakonda Dist.

**మీ ఆదాయం, మీ చేతుల్లో**

★అందరు ఉన్న స్థితి నుండి ఉన్నతి స్థితికి చేరాలనుకునే వారికి శుభవార్త, పార్ట్/ ఫుల్ టైం పనిచేస్తూ నేలకు 50 వేల నుండి 1లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. సంప్ర: 9848931457.
NTW-13453

**PLOT FOR SALE**

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180.
NT-318000

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- పోస్టల్ బ్యాలెట్ పంపిణీకి అధికారులను సన్నద్ధం చేస్తున్నాం
- ఎపిక్ కార్డులను ఓటర్లకు సత్వరమే పంపిణీ చేసేందుకు ప్రత్యేక చర్యలు
- కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్‌సింగ్
- ఎన్నికల ఉన్నతాధికారులతో వీసీ



వీసీలో పాల్గొన్న కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తదితరులు

మహబూబాబాద్, అక్టోబరు 30: ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతున్నామని కలెక్టర్ కే శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఎన్నికల ఉన్నతాధికారులకు నివేదించారు. సోమవారం ఐడీవోసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఉన్నతాధికారులతో పాల్గొనగా, మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుంచి కలెక్టర్ కే శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్ ఎం డేవిడ్, రిటర్నింగ్ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి శశాంక ఉన్నతాధికారులతో మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి విధులు కేటాయించి అప్రమత్తం చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. సప్లిమెంటరీ ఓటర్ల నివేదిక కోసం ఆరు, ఏడు, ఎనిమిది ఫాంల పరిశీలన సకాలంలో పూర్తి చేస్తామని వివరించారు. అఖిలపక్ష పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తామని, సువిధ అనుమతులను త్వరితగతిన ఇస్తున్నామన్నారు. అనుమతులు ఆన్‌లైన్ ద్వారా పొందేందుకు పార్టీ ప్రతినిధులకు వివరిస్తున్నామని తెలిపారు. పోస్టాల్ బ్యాలెట్‌ల పంపిణీకు అధికారులను సన్నద్ధం చేస్తున్నామని వివరించారు. ఎపిక్ కార్డులను ఓటర్లకు సత్వరమే పంపిణీ చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితాలో వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలోనూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని, అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీల నాయకులకు అందజేయాలన్నారు. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, ఓటర్లు జాబితాను సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని చెప్పారు. సీ-విజిల్ యాప్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. మీడియా సెంటర్ల ఏర్పాటు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను నిష్పక్షపాతంగా అందించాలన్నారు. తనిఖీల్లో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజూ వచ్చే అప్పీల్‌పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని, సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ వీడియో సమావేశంలో రిటర్నింగ్ అధికారుల, పోలీస్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వార్డుల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియానాయక్

## బీఆర్ఎస్ వెంటే ప్రజలు

### పార్టీ ఇల్లెందు ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ

ఇల్లెందు, అక్టోబర్ 30: బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజాదరణ ఉందని, ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే ఉందని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియానాయక్ అన్నారు. సోమవారం ఆమె పట్టణంలోని 1, 2, 22, 23, 24 వార్డుల్లో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలు గడపగడపకూ సంక్షేమ పథకాలు తీసుకెళ్లాలన్నారు. మున్సిపాలిటీ ప్రజలు ఎంతో చైతన్యవంతులన్నారు. అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఎన్నికల్లో గెలిపిస్తారన్నారు. ప్రచారంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, టీబీజీకేఎస్ నాయకుడు రంగనాథ్, వైస్ చైర్మన్ జానీపాషా పాల్గొన్నారు.

## బోగస్ ఫైళ్ల కుంభకోణంలో సీనియర్ ఆడిటర్ సతీశ్ అరెస్ట్

వరంగల్, అక్టోబర్ 30: ఫోర్జరీ సంతకాలతో బోగస్ ఫైళ్లు సృష్టించి రూ. 2.31 కోట్ల కుంభకోణంలో బల్దియా సీనియర్ ఆడిటర్ జన్నం సతీశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో ప్రధాన సూత్రధారి బండా అన్వేష్‌తో పాటు అప్పటి జూనియర్ అకౌంట్‌తో కలిసి బోగస్ ఫైళ్లతో డ్రా చేసినట్లు అంగీకరించడంతో ఆయనను మట్టెవాడ పోలీసులు శనివారం కోర్టులో హాజరుపరుచగా రిమాండ్ విధించింది. దీంతో సతీశ్‌ను పరకాల సబ్ జైలుకు తరలించారు. 2007లో కారుణ్య నియామకం కింద జూనియర్ ఆడిటర్‌గా మహబూబాబాద్ ఆడిట్ కార్యాలయంలో ఉద్యోగంలో చేరిన సతీశ్ 2019 నుంచి గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌లో సీనియర్ అడిటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన నిందితుడు ఖమ్మం జైలులో ఉండగా, జూనియర్ అకౌంటెంట్ ఉమాకాంత్ పరకాల జైలులో ఉన్నాడు.

**అన్వేష్ చెల్లెళ్లు, స్నేహితుల అరెస్ట్**

బండా అన్వేష్ ఇద్దరు చెల్లెళ్లతోపాటు నలుగురు స్నేహితులను మట్టెవాడ పోలీసులు అరెస్టు చేశారు. అన్వేష్ చెల్లెళ్లు బండా వీణ, బండా జోత్స్న అకౌంట్లతో పాటు స్నేహితులు అడ్ల నరేశ్, పసుల పునేందర్, కొలిపాక సాయికృష్ణ, వెలకంటి రమణాచారి అకౌంట్లలోకి ప్రజా ధనాన్ని మళ్లించి డ్రా చేయడంతో వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. దోచుకున్న సొమ్మును డ్రా చేసుకునేందుకు సహకరించిన ఆరుగురిని విచారణ చేస్తున్నారు.

## అనుమతి లేకుండా తరలిస్తున్న నగదు సీజ్

నర్సింహులపేట, అక్టోబర్ 30: మండలంలోని నర్సింహులపేట స్టేజీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి అనుమతి లేకుండా లక్ష రూపాయలు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో నర్సింహులపేటకు చెందిన ఓ వ్యక్తి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ద్విచక్ర వాహనంలో రూ. లక్ష తరలిస్తూ పట్టుబడ్డాడు. ఎన్నికల నిబంధనల ప్రకారం డబ్బులు సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

**నగదు పట్టివేత**

కురవి(సీరోలు): సీరోలు పోలీసుస్టేషన్ పరిధిలోని ఉప్పరిగూడెం గ్రామ స్టేజ్ వద్ద ఎస్సై రమాదేవి సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా సయ్యద్ వసీమ్ వద్ద రూ. 84,800 పట్టుబడ్డాయి. ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. అదేవిధంగా రూ. 28 వేల చెక్కును స్వాధీనం చేసుకున్నారు.



నర్సింహులపేట: పోలీసులు స్వాధీనం చేసుకుంటున్న నగదు